# ప్రముఖ పుణ్యక్షేత్రం సిద్ధలకోనలో వైభవంగా దక్షిణామూర్తి వ్రతం





నెల్లూరు జిల్లా, ప్రతినిధి శ్రీనివాసులు (శుభోదయం న్యూస్):

సైదాపురం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన సిద్ధలకోనలో కార్తీక మాసం రెండవ సోమవారం ను పురస్కరించుకొని దక్షిణామూర్తికి 300 మంది సువాసిని లతో ఘనంగా పుష్పాభిషేకం మరియు హెూమం తో కూడిన వ్రతం నిర్వహించినారు. వ్రతంలో పాల్గొన్న వారికి చీర జాకెట్ మరియు సంప్రదాయ రీతిలో పసుపు, కుంకుమ, అరటిపండు వంటి వ్రత వాయినాలు అందించినారు. దక్షిణామూర్తికి ఘనంగా పూజా కార్యక్రమాలను నిర్వహించి నారు. సైదాపురం ఎమ్మార్వో సుభద్ర దక్షిణామూర్తిని దర్శిం చుకొని అనంతరం ప్రసిద్ధ సిద్ధులైన నవకోటి సిద్దేశ్వరులు నవనాదుల సిద్దేశ్వరులను మరియు వారి శిష్యులైన సారంగదరుడిని దర్శించుకొని పూజలు నిర్వహించినారు.

## శ్రీ శ్రీ మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన నల్లబోతుల వెంకటేశ్వర్లు.

పామూరు మండల, రిపోర్టర్ బండి రమేష్(శుభోదయం న్యూస్):



చంద్రశేఖరపురం మండలం కోయిలంపాడు గ్రామంలో వెలసినటువంటి శ్రీ శ్రీ మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానంలో ఇన్నిమెర్ల గ్రామ అధ్యక్షులు నల్లబోతుల వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులతో కలసి ప్రత్యేక పూజలు నిర్వహించారు వేద పండితుల చేత ఆశీర్వచనం అందుకొని తీర్థప్రసాదాలు స్వీకరించడం జరిగింది.

## రైతుల సమస్యలను పరిష్కరిస్తాం

కర్నూలు జిల్లా, స్టాఫ్ రిపోర్టర్ పి నాగరత్నం(శుభోదయం న్యూస్):



సి బెళగల్ మండలంలోనీ మండల తహసిల్దార్ కార్యాలయంలో 03-11-2025 తేదీన సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని మండల తహసిల్దార్ ఈ వెంకటలక్ష్మి నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండలంలోని పలు గ్రామాల నుండి రైతులు రీసర్వే లో జరిగిన తప్పులను సవరించడానికి ఒకరి సర్వే నంబరు మరొకరి సర్వేనెంబర్ పడటం మరియు ఆన్లైన్లో భూమి తక్కువగా నమోదు కావడం సంబంధించిన దరఖాస్తులు మరియు బురాన్ దొడ్డి గ్రామంలో గొల్ల శేషమ్మకు సంబంధించిన సర్వేనెంబర్ 335, (01-54) ఒక ఎకరా 54 సెంట్లు గల పొలము పెద్దల ఆస్తికి సంబంధించినది ఈ పొలము రీస్ సర్వే జరిగినప్పుడు బురాన్ దొడ్డికి సంబంధించిన ఈ పొలాన్ని బ్రాహ్మణ దొడ్డి గ్రామానికి సంబంధించిన పొలంకు ఎండోమెంట్ భూమిగా రీ సర్వేలో తప్పుగా నమోదు చేశారు ,ఇది సవరించి ఈ భూ సమస్యను పరిష్కరించి న్యాయం చేయాలని తాసిల్దారు గారికి దరఖాస్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఆఫీసర్ మల్లేష్ కుమార్ మండల స్థాయి అధికారులు మరియు వివిధ గ్రామాల రెవిన్యూ అధికారులు సర్వేర్లు పాల్గొన్నారు.

## లింగసముద్రం సెంటర్లో ఎదురెదురుగా వస్తున్న బస్సులు తొలగాలంటే ఇబ్బందికరమే.

లింగసముద్రం కె సురేష్(శుభోదయం న్యూస్):



నెల్లూరు జిల్లా లింగసముద్రం మండలంలో లింగసముద్రం సెంటర్లో ట్రాఫిక్కు అంతరాయం కలుగుతుంది ఎదురెదురుగా వస్తున్న రెండు బస్సులు తొలగాలంటే ఇబ్బందిగా ఉంటుంది రోడ్ ఇరువైపులా రోడ్డు వెలడపు లేకపోవడంమె దీనికికారణం ప్రభుత్వాలుమారిన లింగసముద్రం సెంటర్ పట్టించుకునే నాధుడే లేడు అని ప్రజలు వాపోతున్నారు

## మాదా వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న అంచురి వెంకటరెడ్డి

పామూరు మండల, రిపోర్టర్ బండి రమేష్(శుభోదయం న్యూస్):



చిత్తూరు జిల్లా కుప్పం పట్టణంలో మాదా వెంకటరమణ కుమార్తె ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పామూరు మండల ఉపాధ్యక్షులు అంచురి వెంకటరెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు . తదుపరి శ్రీకాళహస్తి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వేద పండితుల చేత ఆశీర్వచనం పొంది తీర్థప్రసాదాలు స్వీకరించారు కార్యక్రమంలో మాలపాటి వెంకటేశ్వర్ రెడ్డి, కొండూరి పుల్లయ్య, సిద్ధవటం మంజు రెడ్డి, గట్ల కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా ఉన్న బస్సులు సీజ్ చేసిన ఆర్టీవో అధికారులు

పామూరు మండల, రిపోర్టర్ బండి రమేష్(శుభోదయం న్యూస్):



దర్శి మోటార్ వాహనముల తనిఖీ అధికారి పి రవికుమార్ సోమవారం రాత్రి పామూరులో ప్రైవేట్ ట్రా వెల్స్ బస్సులను ఆకస్మిక తనిఖీలు చేశారు.నిబంధనలకు వ్యతిరేకంగా తిరుగుతున్న పాండిచ్చేరి రిజిస్ట్రేషన్ ఉన్న బస్సులో అత్యవసర ద్వారం ముందు బర్త్ ఉండటం తో దాన్ని సీజ్ చేసి పామూరు పోలీస్ స్టేషన్ కు తరలించారు. అదేవిధంగా పామూరు నుంచి తీరుగుతున్న అన్ని ట్రావెల్స్ బస్సులను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఎంవీఐ రవికుమార్ మాట్లాడుతూ ప్రతి బస్సులో అత్యవసర ద్వారం వద్ద ఎలాంటి సీట్లు ఉండరాదని, అగ్ని మాపకసిలెండర్ల పనితీరును పరిశీలించారు.ప్రభుత్వ నిబంధనలు అతిక్రమించి వాహన పత్రాలు సక్రమంగా లేకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులందరికీ ఆహ్వానం

పిడుగురాళ్ల టౌన్, రిపోర్టర్ శ్రీనివాసరావు(శుభోదయం న్యూస్):



గురజాల నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీ యరపతినేని శ్రీనివాసరావు గారు రేపు అనగా ది. 04.11.2025 మంగళవారం ఉదయం 11:00 గంటలకు పిడుగురాళ్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయనకు విచేయుచున్నారు తదుపరి శాసన సభ్యులు శ్రీ యరపతినేని శ్రీనివాసరావు గారి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సహాయనిధి(సీఎం ఆర్ఎఫ్) చెక్కుల పంపి ణీ కార్యక్రమం జరుగు.కావున ఈ యొక్క కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ హాజరుకావాలని కోరుకుంటున్నాము.

ఇట్లు
పిడుగురాళ్ల పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయం

## శివనామస్మరణంతో మారుమ్రోగిన శైవ క్షేత్రాం

వీసీ సుబ్బరాయుడు(శుభోదయం న్యూస్):



తిరుపతి జిల్లా డక్కిలి మండలం దేవుడు వేల్లంపల్లి కార్తీక మాసం రెండు వా సోమవారం పురస్కరించుకుని శైవ క్షేత్రాం శివనామస్మరణంతో మారు మ్రోగింది . దేవుడు ఎల్లంపల్లి ఈశ్వరయ్య స్వామి ఆలయ నిర్వాహకులు పూజలు నిర్వహించారు. రెండవ కార్తీక సోమవారం పురస్కరించుకుని భక్తులు ఆలయాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారిని దర్శించుకున్నారు. ఉదయం గం 5-00 లకు ద్వాదశి జ్యోతిర్లింగాలకు అష్టోత్తర మహా లింగేశ్వర ఈశ్వరయ్య స్వామివారికి అభిషేకములు అలంకరణలు మంత్రపుష్పం మహామంగళ హారతి, తీర్థ ప్రసాద వినియోగము నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ప్రాంగణంలో మహిళలు కోలాటాలు, కార్తీక దీపాలు వెలిగించి, మొక్కులు చెల్లించారు. వచ్చిన భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు

## ఆగి ఉన్న లారీ ని ఢీకొట్టిన ద్విచక్ర వాహనం వ్యక్తి మృతి

జీలుగుమిల్లి(శుభోదయం న్యూస్):



జీలుగుమిల్లి మండలంలోని రమణక్కపేట సమీపంలో జాతీయ రహదారిపై సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందాడు. ఆగి ఉన్న లారీని బైక్ ఢీ కొట్టడంతో ఆ వ్యక్తి అక్కడే ప్రాణాలు కోల్పోయాడు. మృతి చెందిన వ్యక్తి వేలేరుపాడు మండలం కోయిదా గ్రామానికి చెందిన కాకాని రవిగా పోలీసులు గుర్తించారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం జంగారెడ్డి గూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం ఎలా జరిగిందనే దానిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. రోడ్డుపై ఆగి ఉన్న లారీని గమనించకపోవడం వల్ల ఈ ప్రమాదం జరిగినట్లు ప్రాథమికంగా భావిస్తున్నారు. కొద్ది సేపు జాతీయ రహదారిపై ట్రాఫిక్ అంతరాయం ఏర్పడగా, పోలీసులు వాహనాలను పక్కకు తరలించి రాకపోకలను పునరుద్ధరించారు.

## వైభవంగా మూసిన బ్రహ్మంగారి జయంతి ఉత్సవాలు

బద్వేల్ నియోజకవర్గం, రిపోర్టర్ శివారెడ్డి(శుభోదయం న్యూస్):




మహాప్రసాదం నైవేద్యంతో సహస్రనామ దీపార్చనలతో బ్రహ్మంగారిమఠం ప్రముఖ పుణ్యక్షేత్రమైన వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఆలయంలో బ్రహ్మంగారి 417,వ, సప్తదశోత్తర చతుశ్శత మహెూత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు అందులో భాగంగానే ప్రత్యేక పూజలు అభిషేకాలతో పాటు ఉదయం నుండే ప్రత్యేక పూజలు బలిహరణ ప్రత్యేక హెూమంలో గ్రామోత్సవం కార్యక్రమంలో రాత్రికి ప్రత్యేకంగా రాత్రికి సహస్రనామ దీపార్చన కార్యక్రమాన్ని పేద పండితుల మధ్య భక్తులు అధికంగా పాల్గొన్నారు కుమారుల్లో వెంకటాద్రి స్వామి, భద్రయ్య స్వామి వీరభట్లమయ్య దత్తాత్రేయ ఆలయ సిబ్బంది ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## పేకాట శిబిరంపై దాడి ఎస్సై నారాయణ

లింగసముద్రం కె సురేష్ (శుభోదయం న్యూస్):



నెల్లూరు జిల్లా లింగసముద్రం మండలం పెద్దపవని గ్రామంలో పేకాట ఆడుతున్న ఇద్దరు వ్యక్తులని ఎస్ఐ నారాయణ మరియు వారి సిబ్బందితో కలిసి దాడి చేసి అదుపులోకి తీసుకున్నారు. వాళ్ళ దగ్గర నుంచి 4 బైకులు 19 100 డబ్బులు స్వాధీనం చేసుకున్నారు.

# 3నకిలీ రికార్డులు సృష్టించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్న

**సిపిఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్**

బద్వేల్ నియోజకవర్గం, రిపోర్టర్ శివారెడ్డి(శుభోదయం న్యూస్):



బ్రహ్మంగారిమఠం మండలం సోమిరెడ్డి పల్లె గ్రామపంచాయతీ 1397 సర్వే నెంబర్ లోని అసైన్డ్ మెంట్ లబ్ధిదారులకు భూములను సర్వే చేసి చూపాలని నకిలీ రికార్డులు సృష్టించి ఆన్లైన్ చేసుకున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం బ్రహ్మంగారిమఠం మండల తహసిల్దార్ గారికి సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ. 2007వ సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం భూ పంపిణీలో భాగంగా అసైన్డ్ మెంట్ ద్వారా 1397 సర్వే నెంబర్ నందు ఎస్సీ, బీసీ, ఓసి సామాజిక వర్గాలలోని భూమిలేని పేదలకు అసైన్డ్ మెంట్ కమిటీ ద్వారా పట్టాలు మంజూరు చేసిందని తర్వాత కాలంలో పాలకుల అధికారుల నిర్లక్ష్యం కారణంగ పట్టాలకు సర్వే చేసి భూములను చూపించలేదని వారు గుర్తు చేశారు. తర్వాత కాలంలో ప్రభుత్వాలు మారిన ప్రతిసారి వాటికి సంబంధించిన నాయకులు బోగస్ రికార్డులతో ఆన్లైన్ చేయించుకున్నారని నిజమైన లబ్ధిదారులు ఆన్లైన్ కోసం సంవత్సరాల తరబడి రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ ఉన్న వారిని పట్టించుకున్న పాపాన పోలేదని అక్రమార్కులకు మాత్రం రాజమార్గంలో రికార్డులు సృష్టించబడ్డాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే అనేక దపాలుగా నకిలీ రికార్డులతో బ్యాంకుల ద్వారా రుణాలు కూడా పొందారని వారు ఆరోపించారు. వెంటనే 1397 సర్వే నెంబర్ లోని అసైన్డ్ మెంట్ లబ్ధిదారులకు భూములను ఆన్లైన్ చేయాలని, అసైన్డ్ పట్టాలకు కొలతలు వేసి హద్దులు చూపాలని, నకిలీ రికార్డులు సృష్టించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అవినీతికి పాల్పడి నకిలీ రికార్డులతో ఆన్లైన్ చేసిన అప్పటి మండల రెవెన్యూ అధికారులను సస్పెండ్ చేసి కేసులు నమోదు చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు సానా గోవిందస్వామి, రెబ్బ నరసింహులు అజయ్ కుమార్ నాయకులు, లబ్ధిదారులు గురు బ్రహ్మాచారి, కటారు వెంకటరమణ, లక్ష్మీ రెడ్డి, నాగసుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్సీపి కోటి సంతకాల కార్యక్రమంలో ఎమ్మెల్సీ గోవింద్ రెడ్డి.. ఎమ్మెల్యే సుధా

బద్వేల్ నియోజకవర్గం, రిపోర్టర్ శివారెడ్డి(శుభోదయం న్యూస్):

ఈరోజు బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని 26 వార్డు భావన నగర్ పరిధిలో. నేడు ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రచ్చబండ కోటి సంతకాలు సేకరణ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి . ఎమ్మెల్యే డాక్టర్ సుధా . పోతిరెడ్డి నాగార్జున రెడ్డి మాజీ పంచాయతీరాజ్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సలహాదారు మరియు మున్సిపాలిటీ అడ్వైజర్. పాల్గొన్నారు .ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ వైయస్ జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రతి జిల్లాకు ఒకటి చొప్పున 17 మెడికల్ కళాశాల లను ఒకేసారి ప్రారంభించి అందులో 5 మెడికల్ కళాశా ల లను అందుబాటులోకి తెచ్చారు. మరో రెండు వైద్య కళాశాలలను ఎన్నికల కోడ్ సందర్భంగా ప్రారంభించలేకపోయారు మిగతా వైద్య కళాశాలలో వివిధ స్థాయి లో నిర్మాణాలు జరుగుతున్నాయి ఇప్పుడు చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మొత్తం 17 కళాశాలలను. తన అనుచరులకు ప్రైవేట్ పరం చేస్తూ జీవో ఇవ్వడం. సామాన్య ప్రజలకు వైద్యం ఇక కార్పొరేట్ హాస్పిటల్ మాదిరిగా మారిపోతాయని దీనివల్ల ప్రజలకు చాలా ఇబ్బంది కలుగుతుందని వైయస్సార్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగాకోటి సంతకాల నిరసన కార్యక్రమాన్ని ఉద్యమ రూపంలో ప్రజల నుంచి తీసుకొచ్చే విధంగా. ప్రైవేటుపరం చేయకుండా ఆపే విధంగా రాష్ట్ర గవర్నర్ కి కోటి సంతకాల ఉద్యమాన్ని పిలుపు ఇవ్వడంతో పార్టీ ఆదేశాల మేరకు ఇక్కడ చేయడం జరుగుతున్నదని వారన్నారు. ఆరోగ్యశ్రీ కనుమరుగైంద ని. గత ప్రభుత్వంలో 25 లక్షల వరకు ఆరోగ్యశ్రీ ని వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ఏర్పాటు చేశారని ఇప్పుడు సామాన్య ప్రజలందరూ ఇబ్బందులు ఫాలో అవుతున్నారని వారన్నారు. అంబవరం



భాస్కర్ రెడ్డి. కల్లూరు రమణారెడ్డి.బద్వేల్ మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి వైస్ చైర్మన్ సాయి కృష్ణ. గోపాలస్వామి మున్సిపల్ కన్వీనర్ సుందర్ రామిరెడ్డి మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ సినీర్ నాయకులు శ్రీరాములు. మున్సిపాలిటీ కౌన్సిలర్లు మాజీ ఎంపీపీలు జడ్పిటిసిలు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

# తుఫాను బాధితులకు సహాయం అందించాలంటూ వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్

ఏలూరు జిల్లా, ప్రతినిధి -ప్రసాద్(శుభోదయం న్యూస్):

ఏలూరు జిల్లా చింతలపూడిలో మొంథా తుఫాన్ బాలికల పాఠశాలలో ఏర్పాటు చేసిన శిబిర బాధితులు ఈరోజు ప్రజావాణి కార్యక్రమం ముందు ఆందోళన చేసి పిటీషన్ను అందజేయడం జరిగింది. తదనంతరం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ కు ప్రదర్శనగా వెళ్లి ఎమ్మెల్యే కి వినతి పత్రాన్ని అందించడం జరిగింది. అక్టోబర్ 28 నుండి ఆంధ్ర రాష్ట్రంలో మొంథా తుఫాన్ సందర్భంగా చింతలపూడి పట్టణంలో రెండు తుఫాన్ బాధితుల శిబిరాలను ప్రభుత్వం నిర్వహించడం జరిగింది. పునరావస బాధితులను ఇండ్లకు పంపేటప్పుడు ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 114, 115 ప్రకారం పునరావసంకల్పించిన బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల నుండి కుటుంబానికి 3000 మించకుండా ఇవ్వమని, అలాగే వారికి బియ్యం, నూనె, పప్పు, కాయగూరలు అందజేయమని పై జీవోలలో ప్రభుత్వం పేర్కొన్నది. ఒక శిబిరంలో వారికి పైన పేర్కొన్నవి ఇచ్చి బాలికల పాఠశాలలో శిబిరం బాధితులకు ఏమీ అందజేయకుండా అధికారులు ఇండ్లకు పంపారని కొంతమందికి సహాయం చేసి మిగిలిన వారికి ప్రభుత్వ సహాయం అందించకపోవడం సోచనీయమని సిపిఎం మండల కన్వీనర్ పి పాండురంగారావు తుఫాన్ బాధితులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ ధర్నా కార్యక్రమంలో బాధితులకు మద్దతుగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు దేవ గురు సత్యనారాయణ, సిపిఎం పట్టణ కార్యదర్శి సూర్య



కుమార్, రామిశెట్టి సత్యనారాయణ పాల్గొన్నారు. ధర్నా అనంతరం ప్రదర్శనగా ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ కు వెళ్లి బాధితులు తమ గోడును ఎమ్మెల్యే కి విన్నవించుకున్నారు. పై అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళుటకు ఎమ్మెల్యే హామీ ఇవ్వడం జరిగింది.

# భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి

**ఉత్సవాలను ప్రారంభించిన -ఎమ్మెల్యే చిర్రి**

జీలుగుమిల్లి(శుభోదయం న్యూస్):

భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి పురస్కరించుకుని, కె.ఆర్.పురం ఐటీడీఏ పరిధిలో ఈ నెల 1వ తేదీ నుండి 15వ తేదీ వరకు నిర్వహిస్తున్న గిరిజన స్వాభిమాన ఉత్సవాలను సోమవారం పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా 2కె రన్ ఉత్సాహంగా సాగి ఐటీడీఏ కార్యాలయం వద్ద ముగిసింది. అనంతరం ఎమ్మెల్యే బాలరాజు బిర్సా ముండా మరియు ఇతర గిరిజన స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలకు పూలదండలు సమర్పించి, జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాలను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ "భగవాన్ బిర్సా ముండా గిరిజన సమాజానికి స్ఫూర్తి ప్రదాత అని, ఆయన త్యాగాలు, పోరాట




స్ఫూర్తి ప్రతి యువకుడికి ఆదర్శం అన్నారు. మన గిరిజన సంస్కృతి, గౌరవం, స్వాభిమానం కాపాడుకోవడంలో ఆయన చూపిన మార్గాన్ని మనం అనుసరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ ట్రేకర్ చైర్మన్ బొరగం శ్రీనివాస్, శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి, ఐటీడీఏ పీవో రాముల నాయక్,



సర్పంచ్ ఉయికె బుజ్జియ్య, అధికారులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# స్వర్ణ పోలవరం విజన్ యాక్షన్ బుక్"

**ఆవిష్కరణ చేసిన -ఎమ్మెల్యే చిర్రి**

పోలవరం, ప్రతినిధి(శుభోదయం న్యూస్):

స్వర్ణాంధ్ర 2047 కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి దిశా ప్రణాళికలో, పోలవరం నియోజకవర్గానికి సంబంధించిన "స్వర్ణ పోలవరం విజన్ యాక్షన్ బుక్" ను పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సోమవారం ఐటీడీఏ కార్యాలయంలో ఆవిష్కరించారు. నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సేవలు, మౌలిక సదుపాయాలు, విద్య, ఆరోగ్యం, ఉపాధి వంటి పలు అంశాలపై రూపొందించిన ఈ విజన్ యాక్షన్ బుక్‌ను పోలవరం విజన్ యాక్షన్ ప్లాన్ యంగ్ ప్రొఫెషనల్ జె. జగదీశ్వరరావు, మరియు పి4 టీం ఆధ్వర్యంలో రూపొందించారు . ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పీవో రాముల నాయక్, ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాస్, శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరితో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.



## బోగోలులో కోటి సంతకాల సేకరణ ప్రారంభించిన రామిరెడ్డి

బిట్రగుంట (శుభోదయం న్యూస్):



కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన తర్వాత పేద విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేసే దురుద్దేశంతో వైసిపి ప్రభుత్వంలో నిర్మించి, నిర్వహిస్తున్న ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటు పరం చేసేందుకుటి.డి.పి చేస్తున్న ప్రయత్నాలను తిప్పి కొట్టేందుకు వైకాపా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని సోమవారం కావలి నియోజక వర్గం మాజీ శాసనసభ్యుడు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి తమపార్టీ శ్రేణులతో కలిసి ప్రారంభించాడు. మండలపార్టీ కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు ఆధ్వర్యంలో బోగోలు లోనిపార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి భారీగా వైసీపీ శ్రేణులు తరలి వచ్చారు. తమకు నిర్దేశించిన సంతకాలసేకరణకు రెట్టింపు సంతకాలు చేసేందుకు ప్రజలుఉత్సాహంగా ముందుకు వస్తున్నారన్నారు. సంతకాల సేకరణ అనంతరం సంబంధిత ప్రతులను గవర్నరుకు అందజేస్తామన్నారు. పై కార్యక్రమంలో వైసిపి నాయకులు కీర్తన, సుజాత, సుందరరాజు, మేకల శ్రీనివాసులు, పర్రి అంకులయ్య తదితరులు పాల్గొన్నారు

## ఉల్లాస్- అక్షర ఆంధ్ర కార్యక్రమం

కర్నూలు జిల్లా, స్టాఫ్ రిపోర్టర్ పి నాగరత్నం(శుభోదయం న్యూస్):



సి బెళగల్ మండల లోని శ్రీ శక్తి భవనంలో ఉల్లాస్ అక్షర ఆంధ్ర కార్యక్రమాన్ని ఏపిఎం రమేష్ నిర్వహించారు, సమావేశంలో కర్నూల్ డిఆర్డిఏ ఆఫీసు నుండి సూపర్వైజర్ జాకీర్ హుస్సేన్ మరియు ఏటీఎం రమేష్ మాట్లాడుతూ సి బెళగల్ మండలం అక్షరాస్యతలో వెనకబడి ఉన్నదని తెలియజేస్తూ కావున వాల్ ఇంటర్లు వయోజన విద్య ద్వారా చదువురాని వారికి అక్షరాభ్యాసన నేర్పించాలన్నారు ముఖ్యంగా పొదుపు లక్ష్మి గ్రూపు సభ్యులందరూ అక్షరాభ్యాసం చేసి చదువు నేర్చాలని అందరూ సంతకాలు చేస్తే చేయాలన్నారు కావున పొదుపు లక్ష్మి మహిళా సమైక్య మండలి సభ్యులు మరియు గ్రామానికి సంఘ సభ్యులు వాళ్ళ ఇంటర్లు అందరూ కలిసి మండలంలోని ప్రతి గ్రామములో వయోజన విద్యా ద్వారా అక్షర అభ్యాసన చేయించి అక్షరాస్యులుగా తీర్చిదిద్ది మన మండలాన్ని అక్షర శాతం పెంచాలని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో వెలుగు సీసీలు బుకీపరులు మహిళా మండల సమైక్య అధ్యక్షులు, సభ్యులు గ్రామ ఐక్య సభ్యులు మహిళలు పాల్గొన్నారు.

## నియోజక వర్గ స్ధాయి విజేతలకు బహుమతి ప్రధానం చెస్తున్నా ఎం ఈ ఓ లు


ఎర్రగొండపాలెం మండల, రిపోర్టర్ నారాయణ(శుభోదయం న్యూస్):



యర్రగొండపాలెం నియోజక వర్గ కేంద్రంలో యర్రగొండపాలెం నియోజక వర్గ స్ధాయిలో రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా యంఈఓ కార్యాలయ ఆవరణలో జరిగిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు యఈఓలు ఆంజనేయులు , మస్తాన్ నాయక్ , మల్లునాయక్ లు సోమవారం జరిగిన కార్యాక్రమంలో ముఖ్య అతిదులుగా పాల్గొని విజేతలకు అభినందనలు తెలిపారు , ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరు రాజ్యాంగం పట్ల అవగాహన కలిగి ఉండాలని కోరారు , రాజ్యాంగ దినోత్సవం రోజు జరిగిన వ్యాసరచన పోటీలలో నియోజక వర్గ స్ధాయిలో విజేతలుగా నిలిచిన వారిని ప్రత్యేకంగా అభినందించారు , పోటీలలో గెలుపొందిన యం ,నవదీప్ జడ్పీహైస్కూల్ తిపురాంతకం నుంచి ,యల్ ,భవ్యశ్రీ ,జిహెచ్ ,ఎస్ యర్రగొండపాలెం , కె.నాగరాజు ఎపిఆర్ ఎస్ గణపవరం నుంచి గెలుపొందారు , నియోజక వర్గ స్ధాయిలో నిలిచిన ఈ ముగ్గురు రాష్టస్ధాయి పోటీలకు వెళ్ళనున్నారని యంఈఓ ఆంజనేయులు తెలిపారు .

## పచ్చిధాన్యం రైతులు కౌలు రైతులు అమ్ముకొనే ఎసులుబాటు కల్పించాలి

ఏలూరు జిల్లా, ప్రతినిధి -ప్రసాద్(శుభోదయం న్యూస్):



ఏలూరు జిల్లా పచ్చిధాన్యం రైతులు కౌలు రైతులు అమ్ముకునే ఎసులుబాటును ప్రభుత్వం కల్పించాలని ఏపీ రైతు సంఘం కౌలు రైతు సంఘం నాయకులు స్థానిక శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్ గారికి వినతి పత్రం సమర్పించడం అయినది. ఈ సందర్భంగా కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి దొంత కృష్ణ, రైతు సంఘం మండల అధ్యక్షులు ఎస్కే కాలేషా మాట్లాడుతూ పచ్చిధాన్యం అమ్ముకునే అవకాశం ప్రభుత్వం కల్పించాలని ఆరుదల ధాన్యం నిబంధనలు 22% పెంచాలని ధాన్యం కొనుగోలు కేంద్రాలు తక్షణం ప్రారంభించి కొనుగోలు ప్రక్రియ చేపట్టాలని టార్పిన్ పట్టాలను 90 శాతం సబ్సిడీపై రైతులకు కౌలు రైతులకు ఇవ్వాలని ఈ క్రాప్ లో నమోదు కాని పంటను కూడా అమ్ముకొనుటకు అవకాశం కల్పించాలని మంద తుఫాను నష్టపరిహార నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని నష్టపోయిన రైతులకు ఎకరానికి 30 వేల రూపాయల నష్టపరిహారం అందించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ వినతి పత్రం ఇచ్చిన వారిలో సిపిఐ మండల కార్యదర్శి తొర్లపాటి బాబు రైతు సంఘం నాయకులు తక్కెరపాటి ప్రసాద్ రావు తాడిగడప మాణిక్యాలరావు తదితరులు ఉన్నారు

